విశాలాంధ్ర
శ్రీకాకుళం
బుధవారం 24, ఏప్రిల్ 2024

నామినేషన్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రణస్థలం: నామినేషన్ సందర్భంగా రేపు ఉదయం 7:30గంటలకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం రామతీర్థం కూడలి నుండి భారీ ర్యాలీగా బయలుదేరి సీఎం జగనన్న మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ఎచ్చెర్ల మండలం అరిణాంఅక్కివలస లో ప్రకృతి లే అవుట్ లో రాత్రి బస చేసే శిబిరం వరకు వెళ్లి తిరిగి రణస్థలం తహసిల్దార్ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గం ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా గొర్లె కిరణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేయునున్నారు. కావున పై కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

జనసేన అధినేత పవన్‌ను కలిసిన కోత

విశాలాంధ్ర-పలాస : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను పిఠాపురంలో మంగళవారం పలాస నియోజకవర్గం జనసేన నాయకులు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోత మాట్లాడుతూ పలాస లో ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష విజయానికి కృషి చేస్తామని అన్నారు. ఈయన వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు కృష్ణ చంద్రమోహన్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కంచరాన అనిల్ కుమార్, పలాస పార్టీ అధ్యక్షులు నాగార్జునలు ఉన్నారు.

చంద్రబాబుకు స్వాగతం పలికిన 'బగ్గు'

విశాలాంధ్ర-నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నంకు మంగళవారం విచ్చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడుకు నరసన్నపేట ఉమ్మడి కూటమి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి, నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్, బగ్గు అర్చన గౌరవ ప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబుకు పుష్పగుచ్ఛమందించి, స్వాగతం పలికారు. ప్రజాగళం పేరుతో నిర్వహించే బహిరంగ సభకు వచ్చిన చంద్ర బాబుకు హెలీప్యాడ్ వద్ద కలిసి, నియోజకవర్గ పరిస్థితు లను రమణమూర్తి వివరించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి, కింజరాపు రామ్మోహన్ నాయుడు, డిసిసిబి మాజీ చైర్మన్, డోల జగన్మోహన్‌రావు, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా, టెక్కలిలో జరిగే ముగింపు సభ ఏర్పాట్లను, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాసరావు, పరిశీలకులు కాయల వెంకటరెడ్డి, జడ్పీటిసి పాల వసంతరెడ్డి మంగళవారం పరిశీలించారు, ఈనెల 24న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నందున హెలిప్యాడ్ ఇతర ఏర్పాట్లు పరిశీలించారు.

డాక్టర్ రామకృష్ణకు భారత్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎంసీఏ విభాగపు అధ్యాపకులు డాక్టర్ జి రామకృష్ణ భారత్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు ఆంధ్ర యూనివర్సిటీ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ అవార్డును అఖిలభారత సాంకేతిక విద్య మండలి చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారి డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ ఏ యువిసి ప్రొఫెసర్ పివిసిడి ప్రసాద్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు బోధన కంప్యూటర్ రంగంలో చేస్తున్న కృషికిగాను ఈ అవార్డు రామకృష్ణకు బ్రెయిన్ ఓ విజన్ సంస్థ హైదరాబాద్ ప్రకటించింది కాగా ఈ అవార్డును అందుకున్న డాక్టర్ రామకృష్ణకు బిఆర్ఏయువిసి ప్రొఫెసర్ కేఆర్ రజిని మంగళవారం అభినందించారు

రవికుమార్ నామినేషన్‌కు తరలివెళ్ళిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పొందూరు : ఆమదాలవలసలో మంగళవారం జరుగనున్న టీడీపీ అభ్యర్ధి కూన రవికుమార్ నామినేషన్ కార్యక్రమానికి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజాగళం కార్యక్రమానికి మండలం నుంచి వేళ్లాదిమంది టీడీపీ శ్రేణులు తరలివెళ్ళారు. మండల నాయకులు 29 పంచాయతీల నుంచి నాయకుల ఆధ్వర్యంలో సుమారు 6 వేలు మంది వరకు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తరలివెళ్ళారు. ఆటోలు, లారీలు, ద్విచక్ర వాహనాలు, కారులలో తరలివెళ్ళారు. మండల కేంద్రం పొందూరు నుంచే సుమారు. 1500 మందికిపైగా అభిమానులు స్వచ్ఛందంగా తరలివెళ్ళారు.

జిల్లాలో చంద్రబాబు 14ఏళ్ళ అభివృద్ధి మార్కు చూపించగలరా..?

- జిల్లా రూపురేఖలు మార్చింది జగన్ మాత్రమే...
- సిద్ధం సభను విజయవంతం చేయాలి
- పలాస వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సీదిరి

విశాలాంధ్ర-పలాస: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టినసిద్ధం సభ బస్సుయాత్ర లో భాగంగా ఈనెల 24న టెక్కలికి జగన్ రానున్నారని చరిత్ర తిరగరాయగలిగే సభగా మిగిలిపోయే ప్రాముఖ్యత గలిగిన ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి ఆశేష ప్రజానీకం హాజరై సభను విజయవంతం చేయాలని పలాస వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు.బుధవారం ప్రగతిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దిగిపోయే ముందు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు వెనుకబడి ఉన్నాయని విడుదల చేసిన సర్వేలలో ఆయన చెప్పిన మాటలని,అంతకు ముందు 14 ఏళ్ల సిఎంగా చంద్రబాబు చేసిన అభివృద్ధి లేకపోవడం వల్లే జిల్లాలు వెనకబడి ఉందని ఒప్పుకున్నట్లయిందన్నారు. 14 ఏళ్ల సిఎంగా చంద్రబాబు మార్కుతో జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చంద్రబాబుగాని అచ్చెంనాయుడు, రామ్మోహన్‌నాయుడు కాని చెప్పగలరా.? అని ప్రశ్నించారు. ఈ ప్రాంతానికి ఒక్క పరిశ్రమ కాని పోర్టు కాని హార్బర్ కాని తెచ్చానని చెప్పగలరా అని ప్రశ్నించారు. యువతకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల ఇక్కడి వారు వలసలు వెళ్లిపోయారన్నారు. జగన్ 5 ఏళ్ల సిఎం పాలనలో శ్రీకాకుళం, విజయనగరం యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు అందించేందుకు మూలపేట పోర్టు బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి తీసుకువచ్చారన్నారు. వ్యవసాయరంగం అభివృద్ధి కోసం గొట్టాబ్యారేజ్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ వంటి బృహత్తర ప్రాజెక్టు పనులు చేపడుతూ రానున్న కాలంలో వంశదార శివారు ప్రాంతాలకు రెండు పంటలు వేసుకునేందుకు పుష్కలంగా నీరు అందించే చర్యలు చేపట్టారన్నారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయని, బుడగట్లపాలెం హార్బర్ ఏర్పాటు చేశారన్నారు. పలాసలో 200 పడకల ఆసుపత్రి, 700 కోట్లతో శుద్దజలాల ప్రాజెక్టు తీసుకురావడం, చాలా ప్రాంతాలలో డబుల్ రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు ఆధునీకరించడం వంటి పనులతో జిల్లా రూపురేఖలు మార్చాలనే లక్ష్యంతో జగన్ పనిచేస్తున్నారన్నారు. అంబేద్కర్ యూనివర్శిటీ, రిమ్స్ మెడికల్ కాలేజి, వంశదార ఫేజ్ 1,2 వంటివి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో వచ్చాయన్నారు. మరి చంద్రబాబు మార్కు అభివృద్ధి ఒక్కటి కనిపించడం లేదని,వారి హయాంలో ప్రజల స్థితిగతులు, జీవన ప్రమాణాలు కోసం పట్టించుకోలేదని అన్నారు. వారి స్వలాభం కోసమే పాలన కొనసాగించారని, అటువంటి వారు నేడు రెచ్చగొట్టే విమర్శలు చేస్తున్నారని వీటిని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. జిల్లా అభివృద్ధి దార్శానికుడు జగన్ సిద్ధం సభకు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేదు : కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో ప్రస్తుత వేసవిలో మంచినీటికి ఎటువంటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన ప్రణాళిక రూపొందించు కుని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డికి తెలిపారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి వేసవిలో త్రాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర సి.ఎస్. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా త్రాగునీటి కి ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, గతంలో రూపొందించు కున్న మొత్తం త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో రానున్న రోజులలో వేడి గాలులు అత్యధికంగా వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన దృష్ట్యా అందుకు తగిన విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నీటి సంరక్షణ పనులు, మంచి నీటి చెరువుల డీసిల్టింగ్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు ఉండరాదని ఆదేశించారు. కలెక్టర్ స్పందిస్తూ మంచి నీటి సరఫరాలో తలెత్తే ఇబ్బందులను 24 గంటల్లో పరిష్కరిస్తున్నా మన్నారు. అంతకు ముందు ఆయన గొట్టా బ్యారేజిలో నీటి నిల్వలు గురించి వంశధార అధికారులతో కొద్దిసేపు మాట్లాడారు. సమావేశంలో జడ్పీ సీఈవో డి.వెంకటేశ్వరరావు, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎల్.సి.హెచ్.పాత్రుడు, డీపీవో వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ చిట్టిరాజు, వంశధార ప్రాజెక్టు ఎస్‌ఈ డోల తిరుమల రావు, శ్రీకాకుళం నగర పాలక సంస్థ ఇంజనీర్ పొగిరి సుగుణాకరరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్ఈ జాన్ బెనహర్, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సం, ఇంగ్లీషు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఎల్ ఐ సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ పుస్తక దినోత్సవం మరియు అంతర్జాతీయ ఇంగ్లీష్ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె శివ శంకర్ షేక్స్ స్పియర్ చిత్ర పటానికి పూల మాల వేసి అంజలి ఘటించి మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో ఇంగ్లీష్ కీలక పాత్ర పోషిస్తుందని,అదేవిధంగా క్యాంపస్ ప్లేస్మెంట్ లలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు,నేటి యువత పుస్తక పఠనం కంటే సోషల్ మీడియా మీద ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నారని దాని చెడు ప్రభావం విద్యార్థిపై ఎక్కువగా ఉంటుందని తెలియజేచారు, కాబట్టి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఆకాంక్షించారు,షేక్స్ స్పియర్ జయంతినే ప్రపంచ ఇంగ్లీష్ భాషా దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థినిలకు తెలియజేచారు. అనంతరం ఈకార్యక్రమాలను పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇంగ్లిష్ విభాగాదిపతి దామోదరరావు, వెంకట విశ్వేశరావు, ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, లైబ్రేరియన్ కమల్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మామిడి గోవిందరావును గెలిపించండి : నారా చంద్రబాబు

విశాలాంధ్ర-పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు (ఎంజిఆర్)ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎంజిఆర్ ఆధ్వర్యంలో ప్రజాగళం కార్యక్రమంను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఓ సాధారణ వ్యక్తి మామిడి గోవిందా రావు కి టీడీపీ పార్టీ పాతపట్నం అసెంబ్లీ టికెట్ ఇచ్చిందని సైకిల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గోవిందా రావు ను గెలిపించండని అన్నారు, రాష్ట్రాన్ని బాగుచేసుకో వాలంటే మళ్ళీ టీడీపీ అధికారం లో కి రావాలని కేంద్రం లో బీజేపీ, రాష్ట్రము లో కూటమి అధికారం లోనికి రావాలని పిలుపు నిచ్చారు, పేద ప్రజలు బాగుపడాలంటే టీడీపీ అధికారం చేపట్టాలని రాష్ట్ర భవిష్యత్తు కూటమి తోనే సాధ్యమని మూడో సారి ముచ్చట గా శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి కే రామ్మోహన్ నాయుడు ను గెలిపించాలని కోరారు, డ్రగ్స్ ను పూర్తి నివారస్తా నని, నిరుద్యోగము అరి కడతానని, బీసి లకు 50 ఏళ్ళ కే పింఛను అందిస్తానని, పింఛను 4000 రూపాయలు కు పెంచు తున్నట్లు ప్రకటించారు, తెలుగు దేశం పార్టీ కి పూర్వ వైభవం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు, సీఎం జగన్ మోహన్ రెడ్డి ని ఇంటికి పంపిద్దాం ఈసందర్భంగా చంద్రబాబు పిలుపు నిచ్చారు, నా మొదటి సంతకం మెగా డిఎస్సీ అని ఈసందర్భంగా సభ లో వెల్లడించారు. ఈ సమావేశం లో టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గటీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డితోనే జనరంజకమైన పాలన

- ఇచ్చాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ

విశాలాంధ్ర-కవిటి : జగన్మోహన్ రెడ్డి పాలనలోనే పేద ప్రజలకు జనరంజకమైన పాలన అందుతుందని ఇచ్చాపురం నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి,జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని శిలగాం, కరాపాడు పంచాయతీ లోని గ్రామాల్లో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైఎస్ఆర్సిపి మండల నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికలు ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి చెందిందన్నారు. ఇచ్చాపురం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియ విజయను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. శిలగాం, కరాపాడు పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ వేతన దారుల వద్దకు వెళ్లి మాట్లాడుతూ గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వ పాలన తేడా గమనించి ఓటు హక్కును వినియోగించాలని, మన అందరి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అయిన వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దేవరాజ్ సాహు,ఏఎంసి చైర్మన్ ఎన్ బాబురావు, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,శిలగాం, కరాపడు సర్పంచ్లు కడియాల హేమలత, మురపాల లచ్చయ్య, ఎన్ని అశోక్ పిన్నింటి తిలక్, కరగాన వల్లభరావు, పద్మనాభం, నేతాజీ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారిని చేయడమే లక్ష్యం

- సంపద సృష్టించి ఉపాధి కల్పిస్తాం
- సైకో పాలనలో దోపిడీ జరిగింది
- టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు

విశాలాంధ్ర-ఆముదాలవలస : మహిళలను అన్నివిధాల ఆదుకొని లక్షాధికారిని చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ మిత్రపక్షం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. మంగళవారం యువ గళంలో భాగంగా ఆమదాలవలస కృష్ణాపురం రోడ్డు వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజాగళం పిలుపు తో ఆముదాలవలస తరలివచ్చిందని మీ అందరి ఉత్సాహం చూస్తుంటే వైసీపీని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టంగా మీ కళ్ళల్లో కనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవ స్థలను నాశనం చేసి రాష్ట్రాన్ని అదః పాతాళానికి తొక్కేసారని తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి పునర్నిర్మా ణం చేసి ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మహిళలకు 1500 నెలకు చొప్పున ఏడాదికి 18,000 సూపర్ సెక్స్ ద్వారా అందించి వారిని లక్ష అధికారులు చేస్తామన్నారు. సైకో పాలనలో స్పీకర్ కూడా అలాగే వ్యవహరించారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే అన్ని వర్గాలకు సామాన్య ఏం చేస్తామని అందుకోసమే బిజెపి జనసేన పార్టీలతో పొత్తుకుదుచ్చుకున్న విషయాన్ని బహి ర్గతం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే మంచి విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు తెలిపా రు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్మోహన్ రెడ్డి, ఆఖరి ఛాన్స్ అంటూ తమ్మినేని గద్దెనెక్కిన తర్వాత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ దుయ్యబట్టారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వనరు లన్నింటినీ వైసిపి కొల్లగొట్టిందని విమ?ర్శించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించు కోవడానికి మీ అందరి సహకారం కావా లని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తు మీద ఓటు వేసి తెలుగుదేశం పార్టీపై ఆదరాభిమానాలు చూపించాలని కోరారు. ప్రజాగలం కార్య క్రమానికి విచ్చేసిన విశేష ప్రజావాహిని కి అభినందనలు తెలిపారు. ఆముదాల వలస ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఇచ్చి న గౌరవాన్ని మరువలేనిదని నేతలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువు రు నాయకులు అభిమానులు పాల్గొ న్నారు.

తెదేపా అభ్యర్థులను మరోసారి గెలిపించాలి

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర-కవిటి: తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలో గల బెజ్జిపుట్టుగ, నెలవంక, సీమూరు తదితర గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ వేతనదారులను ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల, మండల తెదేపా నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడును మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొందల కృష్ణారావు, బెందాలం తిరుమలరావు, ప్రగడ కళ్యాణి,ప్రసాద్, గార గిరిబాబు,తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- న్యూ సెంట్రల్ స్కూల్ యాజమాన్యం

విశాలాంధ్ర-అరసవల్లి: స్థానిక పిఎన్ కాలనీలో గల న్యూ సెంట్రల్ స్కూల్లో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులందరికీ పాఠశాల వ్యవస్థాపకులు జగన్మోహన్ రావు, విశ్రాంతి డీఈఓ బలివాడ మల్లేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ రమాకుమారి, డైరెక్టర్లు శ్రీకాంత్, శ్రీదేవి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ న్యూ సెంట్రల్ స్కూల్ గత 30 సంవత్సరాల నుంచి విద్యారంగంలో శ్రీకాకుళం జిల్లాలోనే ఉన్నత స్థానంలో ఉందని, దాని ఫలితమే ఈ సంవత్సరం అత్యధికంగా 593 మార్కులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సాధించడం జరిగిందని అన్నారు. 593 మార్కులు సాధించిన హేమ చరణ్ ని ఈ సందర్భంగా అభినందించారు. సాత్విక, అనన్య, రుచిత, సాత్విక్, నందకిషోర్, ప్రేమ్ ,సూర్యచంద్రలను అభినందించారు. 500 మార్కులు పైబడిన విద్యార్థులు 52 మందిని, వీరందరూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 550 మార్కులు దాటిన విద్యార్థులందరికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు వై విఎస్ ఎన్ మూర్తి, సరోజిని, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యంవైపు అడుగులు వేస్తున్న జగన్ ప్రభుత్వం

వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు వేస్తున్నారని నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కళ్యాణ మండపంలో నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ టిడిపి మానిఫెస్టోను పార్టీ వెబ్‌సైట్ నుండి తొలగించిన నాయకుడు చంద్రబాబు అయితే, మానిఫెస్టోను భగవద్గీతగా భావించి, శత శాతం హామీలను అమలు చేసిన నాయకుడు, ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. పధ్నాలుగు సంవత్సరాల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని, ఐదేళ్ళ జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి నిరూపమానంగా జరిగిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపి ఓట్లు రెండు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో నన్ను, ఎంపిగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు, ధర్మాన రామ్‌దాస్, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైకాపా నాయకులు, చింతు రామారావు, కె.సిహెచ్.బి.గుప్తా, చీపురు కృష్ణమూర్తి, సురంగి నర్సింగరావు, ముద్దాడ బైరాగినాయుడు, దుంపల భాస్కరరావు, కణితి కృష్ణారావు, రాజాపు అప్పన్న, లుకలాపు రవికుమార్, పాగోటి గోవిందరావు, రెంటికోట త్రినాధరావు, చింతు రాఘవరావు, కణితి సత్తిబాబుపాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల పురుషోత్తపురం, లేబర్ కాలనీకి సంబంధించి 50 కుటుంబాలు కాంగ్రెస్ నాయకురాలు బద్రి సీతమ్మ ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాధ బాబు చేతుల మీదుగా ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి 50 కుటుంబాలను మంగళవారం పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మజ్జి త్రినాథ్ బాబు మాట్లాడుతూ సీతమ్మ ఆధ్వర్యంలో మీరందరూ పార్టీ లో చేరినందుకు సంతోషంగా ఉంది ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ జరిపించింది సరళీకృత ఆర్థిక విధానాలు కాంగ్రెస్ పార్టీ తీసుకురావడం వలన ప్రపంచంలోనే మన దేశానికి మన పిల్లలకు సాఫ్ట్వేర్ రంగంలో గానీ ఇంకా అనేక రంగాలలో రాణించి వృద్ధిలోకి తీసుకొచ్చి ముందుకు తీసుకువెళ్లిన పార్టీ అలాంటి పార్టీలో మీరందరూ చేరడం ఆనందంగా ఉంది మీకు ఏ కష్టం వచ్చినా సీతమ్మ సీతమ్మతో పాటు నేను అండగా నిలబడ ఉంటానని అన్నారు.

జగన్ బస్సుయాత్ర విజయవంతం చేయండి : ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు: సీఎం జగన్ ఈ నెల 24న టెక్కలిలో చేపట్టే మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జలుమూరులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో సోమవారం జలుమూరు, సారవకోట మండలాల పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25న నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.

రూ.25 వేల చిల్లర నాణేలతో ఎంపీగా నామినేషన్

విశాలాంధ్ర-జలుమూరు: బహుజన సమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడుగారి రాజశేఖర్ జిల్లా ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాన్ని అందజేశారు. కాగా, ఎంపీ నామినేషన్కు రూ.25 వేల డిపాజిట్ చెల్లించవలసి ఉంటుంది. నామినేషన్ వేళ అభ్యర్థి రాజశేఖర్ రూ.5, చిల్లర నాణేలను డిపాజిట్గా అధికారులకు చెల్లించారు. దీంతో నాణేలను లెక్క పెట్టేందుకు అధికారులు అవస్థలు పడ్డారు.

శిరీషను గెలిపించండి

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి గౌతు శిరీష కృషి చేస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాస 26 వార్డులో మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు శిరీష ఎమ్మెల్యేగా గెలిపిస్తే మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. ప్రతీ వార్డులో రోడ్డు, మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో గౌతు శిరీష, ఎంపీ రామ్మోహన్ నాయుడుకు సైకిల్ గుర్తు పై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తంగుడు ఆశారాణి, తంగుడు ఆశా కిరణ్, టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు, బి నాగరాజు, పైల చక్రధర్, సప్ప నవీన్, గోళ్ళ చంద్రరావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన సీతారామ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని తిర్లంగి పంచాయతీ వీర రామకృష్ణాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ సంజీవ పర్వతారక వీరాంజనేయ స్వామి ఆలయంలో సీత రామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర అనంతరం పుణ్యాహవాచనం విఘ్నేశ్వర పూజ అనంతరం జలాధివాసం క్షీరాధివాసం ధాన్యాధివాసం సయ్యాధివాసం తో పాటు మండపారాధన హెూమాధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలు మామిడి రాజు పంతులు ఆధ్వర్యంలో ఐదుగురు రుత్వికులు నిర్వహించగా ఆలయ ధర్మకర్త బి నర్సింగరావు దాశరథి దంపతులచే కార్యక్రమం నిర్వహించగా గ్రామ పెద్దలు గ్రామస్తులు పుర ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎండ తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రస్తుతం ఎండలు తీవ్రత వలన ప్రజలు ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవని అన్నారు. మంగళవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ప్రజలు ఆశా కార్యకర్తలు, ప్రజలుతో మాట్లాడుతూ, ఎండలు తీవ్రతరం అవుతున్నందున, అత్యవసర పనులు ఉంటేనే బయటకు వెళ్లాలని ఆయన సూచించారు. అలాగే చల్లటి మజ్జిగ నీరు, ఎక్కువసార్లు త్రాగుతుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణంలోని భవిత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన యు నిహారిక 571 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. కే మోహిత 570, కావ్య శ్రీ 564, అజయ్ కుమార్ 561, అఖిల 558, మార్కులు సాధించి ఉత్తమంగా నిలిచారు. ఉత్తమంగా నిలిచిన విద్యార్థులను పాఠశాల యాజ మాన్యం ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. భవిష్యత్తులో మరిం తగా రాణించాలని పాఠశాల డైరెక్టర్ ఎస్ సునీత, కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రావు, హెచ్ఎం వెంకటేశ్వరరావు ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటి: పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనవరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది వారి

తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి నెయ్యిల చరణ్ 566 మార్కులు సాధించి పాఠశాలకు ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు నెయ్యిల రజిని కృష్ణారావు దంపతులతో పాటు ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది చరణ్ కు మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేశారు.

నరసన్నపేట: స్థానిక గొట్టిపల్లి సమీపంలో వున్న మినర్వా స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం

సృష్టించారు. స్కూల్‌కు చెందిన తర్ర లిఖిత 582మార్కులు సాధించి, మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. అలాగే కోరెడ్డి మీన 581మార్కులు కైవసం చేసుకున్నారని, అంతేకాక 500మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 14మంది వున్నారని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్, డబ్బీరు కిరణ్‌చంద్ పట్నాయిక్ పుష్పగుచ్ఛమందించి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్, డి.విశ్వనాథం, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, తల్లితండ్రులున్నారు.

మండలంలో సత్యవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత

పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 92శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థులు, విష్ణు మంజుల 555మార్కులు సాధించగా, ఇర్రి రమ్య 549, తుంగాన జయరాం 542, భరత్ బిస్వాల్ 541, జామాన వనజ 531, చిట్టి జశ్వంత్ 516, ఎం.సాంబశివ 511, అన్నపూర్ణ 510, అశ్విని 510, సిహెచ్.అనిత 508, గౌతమి 506, సాయిగణేష్ 506, మనీషా 506, వరుణ్ 502మార్కులు కైవసం చేసుకున్నారు. లెక్కలులో వందకు వంద మార్కులు సాధించారు. పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల, ఉపాధ్యాయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందచేసి, అభినందనలు తెలియచేశారు.

నారాయణ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ : స్థానిక నారాయణ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చారు. స్కూల్‌కు చెందిన సనపల సౌమ్య 596మార్కులు సాధించగా, బాడాన నేహారాజ్ 594మార్కులు కైవసం చేసుకున్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు స్కూల్ ప్రిన్సిపాల్, అల్లు రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పొందూరు : సోమవారం ప్రభుత్వం విడుదల చేసిన 10

వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈవో-1 పివి రామరాజు, ఎంఈవో-2 పి. రాజారావులు అభినందించారు. విద్యార్థుల ఇంటికి వెళ్ళి స్వీట్స్ తినిపించారు. 590 మార్కు లు సాధించిన పొందూరు పట్టణానికి చెందిన వావిల్లపల్లిపేట మోడల్పాఠశాల విద్యార్థి ఆనెం పవిత్ర ఇంటికి వెళ్ళి విద్యార్థినిని తల్లిదండ్రులను అభినందించారు. 590 మార్కులు సాదించిన క్లింతల్లి పాఠశాల విద్యార్థిని కూన నాగవరలక్ష్మిని పాఠశాలల్లో అభినందించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ హామీని అమలుచేయాలి

సామాజిక కార్యకర్త అప్పన్న

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానముగా వ్యవసాయరంగం పై ఆధారపడుతూ సుమారు 65 శాతం ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తునందున, రాష్ట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు రుణమాఫీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలని బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గొనపు అప్పన్న అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయరంగంలో పెట్టుబడి ఖర్చులు అధికమవడం వలన రైతులు ఎక్కువ మొత్తంలో అప్పులు చేసి వ్యవసాయం చేయాల్సివస్తుందనీ, ముఖ్యంగా విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు, వ్యవసాయాధారిత పనిముట్లుకి ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందనీ, వీటికి తోడు అనుకోకుండా వచ్చే తుఫాను సంబంధిత ప్రకృతి వైపరీత్యాలు వలన పంటలకు అధిక నష్టం కలుగుతోందనీ అన్నారు. రాష్ట్రములో వ్యవసాయం చేసే కుటుంబాలలో అధికశాతం నిరుపేదలు, దారిద్ర్యరేఖకు దిగువ వర్గానికి చెందిన వ్యవసాయ కూలీలు, వ్యవసాయం చేసేందుకు పెట్టుబడి ఖర్చులు నిమిత్తము బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్నారనీ. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు పెరగడం, పంటల దిగుబడి శాతం తగ్గడం,పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర లేకపోవటం తదితర కారణాలు వలన రైతులు బ్యాంకులు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో,తిరిగిచెల్లించలేకపోతున్నారనీ అన్నారు. చాలామంది రైతులు గత రెండు, మూడు సంవత్సరాలుగా బ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేసుకోపోవటం మూలంగా ప్రకృతి వైపరీత్యాలు దృష్ట్యా పంటకి నష్టం జరిగినపుడు రైతులకు వచ్చే బీమా సౌకర్యాలను కోల్పోతున్నారనీ. గత 5 సంవత్సరాలుగా ఏడాదికి ఒక్కో రైతుకి 13500 చొప్పున రైతుభరోసా రూపేణా పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా సౌకర్యం, పంట నష్టపరిహారం అందజేసిన పెద్ద మనసుతో రాష్ట్ర రైతుల సంక్షేమం దృష్ట్యా రైతులు బ్యాంకుల ద్వారా పొందిన వ్యవసాయ రుణాలను ఒక్కో రైతు కుటుంబానికి కనీసం రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తించేటట్లు తమరు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాల్సిందిగా కోరుతున్నామని అన్నారు .

ఇచ్చిన హామీలను పూర్తి చేస్తాను

పలాస ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: అధికారం కోసం మాయ మాటలు చెప్పినదాన్ని కాదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పూర్తి చేస్తానని పలాస ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామంలో మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ముందుగా కాటమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ కూలీలతో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో ర్యాలీ చేపట్టి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలు ముందు మంత్రి సీదిరి అప్పలరాజు బ్రాహ్మణతర్ల వరహాల గెడ్డ పై వంతెన నిర్మాణం చేపడతామని చెప్పిన హామీ ఏమైందన్నారు. తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో శంకుస్థాపన చేసి వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో పంట భూములకు ఐదేళ్ళుగా వంశధార నీరు అందించలేక పోయారని, తాను ప్రతీ సెంటుకి సాగునీరు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్, దువ్వాడ సంతోష్ కుమార్, వడ్డీ యాదగిరి, రఘుపాత్రుని సుధాకర్, ఆళ్ళ కృష్ణారావు, ఆళ్ళ వెంకటరావు, యర్ర సిమ్మన్న, వంకల కూర్మ రావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నౌగూడలో వైసీపీ ప్రచారం...

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్రమైన హిర మండలం మేజర్ పంచాయతీ లోని నౌగూడ, సుభాలయ తదితర గ్రామల్లో మంగళవారం పాతపట్నం నియోజకవర్గవైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి రెండో కుమారుడు ఓం శ్రీకృష్ణ వైసీపీ నాయకులు కార్యకర్తలు తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అమ్మ రెడ్డి శాంతి ని గెలిపించాలని ఓటర్లను కోరారు. పాతపట్నం నియోజకవర్గం రెడ్డి శాంతి తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ ము రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రెండో సారి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించండి ని వేడుకొన్నారు. ఈ ప్రచారం లో మండలవైసిపీ కన్వీనర్ మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, సర్పంచ్ డి సుందరమ్మ, వైసీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

విశాలాంధ్ర-పలాస: పలాస మున్సిపాలిటీ 28 వ వార్డులో 30 మంది వైసిపి కార్యకర్తలు మంగళవారం వైసిపి ని వీడి టిడిపి లో చేరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో.పాతాళ తారక, వెంకటేష్, జగన్, మల్లేష్, ఈశ్వరరావు, తిరునాథ్, అనిల్, దేవా, కిషోర్, విక్రమ్, వెంకటేష్, వంశీ, షణ్ముఖ, కొదండ, మల్లయ్య , జనార్ధన్, ఆనంద్, విష్ణు, రఘు, సోగ్గాడు, యువరాజు, మోహన్ తదితరులు పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో గాలి క్రిష్ణ, కొవ్వూరు సురేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గెడ్డలపాడులో తెదేపా నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలము లక్కివలస పంచాయితి గెడ్డలపాడు గ్రామములో, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఎమ్మెల్యే కింజరాపు అచెన్నాయుడు, ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని తెలియజేసారు. అలాగే ప్రస్తుతం అధికారంలో కి వస్తే చేయబోయే అభివృద్ధి పథకాలు కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రస్తుతం పోటీ లో ఉన్న ఈమెల్యే ఎంపి అభ్యర్థులు అచెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు, ఐటీడిపి నాయుకులు పాల్గొన్నారు.

ఘనంగా శిశువిహార్ సమరూప్ కార్యక్రమం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కే.కొత్తూరు గ్రామంలో ఉన్న భారతీయ విద్యాకేంద్రం వారి ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో శిశువిహార్ సమరూప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండంట్ బల్లెడ కృష్ణారావు అధ్యక్షులుగా వ్యవహరించి మాట్లాడారు. విద్యార్థులు సర్వాంగీణ వికాసం కొరకు అనుభవం ద్వారా విద్యార్థులు నేర్చుకోవడం బి.వి.కె పాఠశాలకు సొంతమని తెలియజేశారు. శిశు దశ లో విద్యార్థులు కృత్యం ద్వారా నేర్చుకున్న విషయం బాగా గుర్తు ఉంటుందని విద్యార్థుల తల్లి దండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ పి రామారావు, పాఠశాల ప్రధానచర్య ఎం.అనిల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థిని, కామేశ్వరి

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజకవర్గ జాతీయ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థినిగా, కాయ కామేశ్వరి మంగళవారం నామినేషన్ వేశారు. ఈవిషయమై ఆమె స్థానిక ఆర్.ఓ కార్యాలయానికి వెళ్ళి, ఆర్.ఓ, రామ్మోహన్‌రావుకు తన నామినేషన్ పత్రాలు అందచేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సేవ పేరుతో కొంతమంది రాజకీయ నాయకులు వ్యాపారం చేసుకుంటున్నారని, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే యువత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త, కాయ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

డి.జి.పురం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల దినోత్సవ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష దినోత్సవము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు తూట. భాస్కరరావు, ఎస్.రవికుమార్ విద్యార్థులు, ఉపాధ్యాయులచే ఆంగ్లభాష ప్రాధాన్యతను తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోత.చైతన్య మాట్లాడుతూ ప్రముఖ ఇంగ్లీష్ కవి, నాటక రచయిత విలియం షేక్స్పియర్ ఆంగ్లభాషకు చేసిన సేవలకు గానూ అతని జయంతి, వర్ధంతి ఏప్రిల్ 23ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించారు.ఈ కార్యమములో ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, మార్కండేయులు, కృష్ణవేణి, రోజ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ శాఖ గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారిని బి.రూపావతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కొత్త పుస్తకాలను పరిచయం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనం నుండి కొత్త నాయుకుడు పుట్టాడు : పరమేశ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నిజమే జనం నుండి కొత్త నాయుకుడు పుట్టాడ.. అనిపించక మానదు..అతన్ని చూస్తే.. డబ్బు మందు పంచకుండా, ఈ రోజుల్లో రాజకీయాలు సాధ్యమా.. అంటే ..టక్కున చిన్న పిల్లాడు సైతం చెప్తాడు.. కుదరని పని అని, .కానీ తనని చూస్తే నమ్మక తప్పదు.. దిగువ మధ్య తరగతి కుటుంబం.. రాజకీయ బ్యాగ్రౌండ్ అసలే లేదు.. కానీ అతనికున్నదల్ల అందరూ బాగుండాలి..సమాజం బాగుండాలి..అంతే. సామాన్యుడు కష్టాల్లో ఉంటే చూడలేడు.. ఎన్నో సహాయాలు, ఒకటా రెండా.. చేయడమే గానీ చెప్పడం ఉండదు.. తీర సహాయం పొందిన వల్ల ద్వారా, మనం తెలుసుకోవడమే..ప్రజలకి కష్ట సమయాలు అయిన.. తిత్లీ తుఫాన్.. హుడుద్ తుఫాన్ .కరోనా.. సమయాల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి విరాళాలు.. సమాజిక సహాయాలు..బోజన సదుపాయాలు... ఇండియన్ ఆర్మీ లో అసువులు బాసిన కుటుంబాలకు వేలకు వేలు విరాళాలు..విదేశాల్లో చిక్కుకున్న భారతీయులకు తన సొంత డబ్బుతో ఇంటికి రప్పించడం..కర్నూల్ కరోనా టైం లో చిక్కుకున్న విద్యార్థి విద్యార్థిని లను ఇంటికి వెళ్లేందుకు కృషి చేయడం.. అయోధ్య రామ మందిరం కు ఏకంగా లక్ష రూపాయలు విరాళం.. ఇవన్నీ ఆయా సమయాల్లో పత్రికల్లో సమాజిక మాధ్యమాల్లో తెలిసినవే..ఇవి కొన్ని మాత్రమే.. అయితే ఇంత గొప్ప వ్యక్తిత్వం ఉన్న బైపల్లి పరమేశ్వరరావు ప్రస్తుత రాజకీయాల్లోకి రావడం అధి కూడా మాజీ ఐపిఎస్, సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ట్టిన జై భారత్ పార్టీ ద్వారా టెక్కలి నుండి ఎమెల్యే బరిలో ఉండటంతో.. సామాన్యుల్లో చెప్పలేని ప్రేమ అభిమానం వెల్లు విరిస్తున్నాయి.. ఇంటి ఇంటికి ప్రచారంలో.. హారతులు.. బొట్లు.. సన్మానాలు.. ముఖ్యంగా యువత. కావడం..పరమేశ్వరరావు, నిజాయతీ పరులు కావడంతో.. సామాన్యులు.. అతని వైపు అడుగులు వేస్తున్నారు.. మొత్తానికి నిజాయతీగా.. రాజకీయం చేస్తున్న బైపల్లి పరమేశ్వర రావు నీ చుసి..మళ్ళీ ప్రజల్లోకి కొత్త నాయుకుడు వచ్చాడా, అని అనిపించక మానదు.. తల్చుకుంటే దేశ భవిష్యత్తు మార్చే శక్తి యువతకు మాత్రమే ఉంది అనే నానుడి నిజం చేసేలా ఉన్నారు.. రాజకీయాల్లో లేనప్పుడే ఒకరు కష్టాల్లో ఉంటే చూడలేను అన్న పరమేశ్వరరావు, ఈ రోజుల్లో.. అంత చిన్న వయసులో అందరూ బాగుండాలి అని రాజకీయాల్లో వచ్చిన బైపల్లి పరమేశ్వర రావును ఆ దేవుడు ఆశిస్సులు తో బాగుండాలని మరియు ప్రజలకు మంచి చేయాలని కోరుకుందామని పరమేశ్వరరావు అభిమానులు అంటున్నారు.

జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే పేదలకు న్యాయం

- అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో ఉండాలంటే వైసీపీకి పట్టం కట్టాలి
- వైసిపి ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : అట్టడుగు స్థాయిలో ఉన్న అణగారిన వర్గాల ముఖాల్లో చిరునవ్వులు ఉండా లంటే ఆంధ్రప్రదేశ్ కు మరల సీఎం జగ న్మోహన్ రెడ్డి నాయకత్వం అత్యంత అవశ్యమని ఏపీ శాసనసభాపతి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం పట్టణంలోని గణేష్ నగర్ మోనంగి వారి వీధి లో ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనకు నియోజకవర్గ ప్రజలు ఆధరాభి మానాలు కనబరిచార న్నారు. గత ఐదేళ్లుగా ప్రతి గ్రామానికి మౌలిక సదు పాయాలు కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు. నియోజకవర్గంలో ప్రఖ్యాతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంలో కృషి చేసనన్నారు. ఎవరు ఈ చిన్న సమస్యతో తన వద్దకు వచ్చిన స్పందిం చి,వాటి పరిష్కారానికి కృషి చేశానన్నా రు. పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తన చేతనైన సహాయం చేశానన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాయన్నారు . సంక్షేమ పథకాలు అర్హత ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగిందన్నారు. కరోనా వంటి కష్టకాలంలోనూ ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ముందుచూపు గల నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇటువంటి వ్యక్తిని మరల ముఖ్యమంత్రి గా ప్రతిష్ఠించు కోగలిగితే ప్రజలు సుభిక్షం గా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్ కుమార్, పొన్నాడ చిన్నారావు, దుంపల శ్యామలరావు, సంపద రావు రామారావు, చిరంజీవి, ఉమామహేశ్వరరావు వెంకబాబు, తది తర వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరరీ క్లబ్‌ను ప్రారంభించిన డైరెక్టర్

విశాలాంధ్ర-టెక్కలి: స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ మరియు మేనేజ్మెంట్ కళాశాలలో 'ఆంగ్ల సాహితీవేత్త విలియం షేక్స్పియర్' పుట్టినరోజును పురస్కరించుకుని "ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరరీ క్లబ్" ను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఆంగ్ల భాష గొప్పతనాన్ని మరియు ఉద్యోగకల్పనలో ఆ భాష ప్రాధాన్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ.యస్. శ్రీనివాసరావు మరియు బియస్ అండ్ హెచ్ విభాగాధిపతి డా. శాంతి కుమార్ పిల్లల్ని ఉద్దేశిస్తూ క్లబ్ నిర్వహించబోయే వివిధ రకాల యాక్టివిటీస్ లో పాల్గొనడం వల్ల ఆంగ్ల భాష పట్ల ఉన్న భయం పోయి ఉద్యోగ ప్రక్రియలో ఉండే ఇంటర్వ్యూస్ మరియు గ్రూప్ డిస్కషన్స్ లలో అవలీలగా పాల్గొనే ధైర్యం పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్స్ మరియు అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

లిబరేషన్ అభ్యర్థిగా పోతనపల్లి నామినేషన్

విశాలాంధ్ర-పలాస: సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తరుపున పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోతనపల్లి కామేశ్వరరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. బొడ్డపాడు అమరవీరుల స్మారకమందిరం నుంచి సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు, అభిమానులు ర్యాలీగా బయలుదేరి పలాస ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో పలాస ఆర్డిఓ డాక్టర్ భరత్ నాయక్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. కామేశ్వరరావుతో పాటు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు మద్దిల మల్లేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామడ సన్యాసిరావు, జిల్లా కమిటీ సభ్యులు కుత్తుం దుష్యంత్, మద్దిల కైలాస్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ నాయక్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, పోతనపల్లి అప్పారావు, మద్దిల రాజారావు, పోతనపల్లి సుందరమ్మ, గేదెల జగదీష్, గేదెల యశోద, మద్దెల కమలమ్మ, పిన్నింటి నాగేశ్వరరావు, కుత్తుం లోకనాథం, నెయ్యల రామకృష్ణ, నెయ్యల యుగంధర్, బయనపల్లి కోటేశ్వరరావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సూపర్ సిక్స్ శ్రీరామరక్ష

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలో పేదల సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలు శ్రీరామరక్ష అని ఉమ్మడి కూటమి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మండలంలో కోమర్తి, సోమవారంపేట, లకిమేర గ్రామాల్లో ఇంటి ఇంటికీ వెళ్ళి, రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమిని గెలిపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు అయితే పేద, బలహీన వర్గాలకు మహాశక్తి పథకం అందించి, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను, శ్రీకాకుళం ఎంపిగా, కింజరాపు రామ్మోహన్‌నాయుడును సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రమణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు, జల్లు చంద్రమౌళి, కింజరాపు సూర్యనారాయణ, శిమ్మ చంద్రశేఖర్, శిమ్మ జగన్నాధం, పూతి రమణ, ముద్దాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-మందస: పలాస ప్రగతి భవన్ లో మంగళవారం మందస మండలం బాహడపల్లి గ్రామానికి చెందిన యువకులు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసిపి లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కోట జయరాం, కోట నవీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, హనుమంతు వెంకటరావు, మందస మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, సర్పంచ్ బొడ్డు ఉదయకుమార్, పంచాయతీ అధ్యక్షులు మామిడి తులసయ్య, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు, సీనియర్ నాయకులు సార దూర్వాసులు, కోట సోమేశ్, కోట పురుషోత్తం, సాలిన మాధవరావు, బతకల చిరంజీవి, ఇప్పిలి అప్పన్న, కొల్లి భాస్కరావు, యువనాయకులు డొక్కరి దిలీప్ ,మామిడి మణి, అందాల చంటి, వంకల శంకర్, వంకల వెంకటేష్, మట్ట తారక్, కొత్తపల్లి జగదీశ్, కోట పవన్, డొక్కరి ప్రవీణ్, డొక్కరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గఅసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొప్పు రోతూ వెంకట్రావు, జై భారత్ నేసనల్ పార్టీ అభ్యర్థిగా గోళ్ళ తిరుపతిరావు, గొండ్వానా దండ కారణ్య పార్టీ పాతపట్నం అసెంబ్లీ అభ్యర్థిగా జెన్ని సంజీవరావు మంగళవారం పాతపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఓ ఎం.అప్పారావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నామినేషన్ అభ్యర్దులు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని మే 13న జరుగు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గుర్తు హస్తం, భారత్ నేసనల్ పార్టీ అభ్యర్థి గుర్తు టార్చిలైట్ అని తెలిపారు. వీరి వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.